



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

ఆదివారం - 27 జూలై 2025 : పేజీలు 10


# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు

● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు ● పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలో రేషన్ కార్డుల పంపిణీ




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 26) :** రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ పరిధిలోని తార కన్వెన్షన్ హాలులో అబ్దుల్లాపూర్ మెట్ మండలం, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధికి సంబంధించి రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాల, మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి లతో కలిసి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ... నేడు 10 వేల 50 మంది కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 27 లక్షల రేషన్ కార్డులు మాత్రమే అందించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలోనే కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకనూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డులకు మంచి డిమాండ్ ఉందని, కుటుంబంలోని ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నందున రేషన్ కార్డులకు ప్రస్తుతం చాలా ప్రాధాన్యత ఉన్నదని ఆయన అన్నారు. మిగతా 2లో

ఎస్సీ ఎస్టీ హక్కులకు భంగం కలిగిస్తే

# కఠిన చర్యలు తప్పవు

● ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**ఘట్కేసర్రూరల్,మేజర్న్యూస్(జులై 26):** ఎస్సీ ఎస్టీ వర్గాల అమాయకత్వాన్ని ఆసరగా తీసుకొని హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెముల పరిధిలోని లక్ష్మీ నగర్లో సేవాలాల్ మహారాజ్ సేవా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగద్గురువు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల హక్కుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజనుల ఆరధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరించడం ఆనందంగా ఉందని అన్నారు. అంతకు ముందు కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షుడు రమణ, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్, మిగతా 3లో

# అలుగుపారుతున్న లఖ్నాపూర్ ప్రాజెక్ట్...

▶▶ జలకళతో సందర్శకులతో తాకిడి.... ▶▶ ప్రాజెక్ట్ను సందర్శించిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి....



అలుగు పారుతున్న లక్నాపుర్ ప్రాజెక్ట్, సందర్శకుల తాకిడి.

**పరిగి. మేజర్ న్యూస్ (జూలై 26):**

గత నాలుగు, ఐదు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పరిగి మండల పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్ట్ కు భారీగా నీరు చేరింది. దీంతో ప్రాజెక్ట్ శనివారం ఉదయం ప్రాజెక్ట్ అలుగు పారింది. దీంతో రైతుల్లో ఆనందం నెలకొంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు వర్షాలు ముఖం చాటేయడంతో ఆందోళన చెందిన రైతన్నలు గడిచిన నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతన్నలు సంతోషము వ్యక్తం చేస్తున్నారు. లక్నాపూర్ ప్రాజెక్ట్ 18 అడుగుల సామర్థ్యం మొత్తం 410 ఎకరాలలో ప్రాజెక్ట్ విస్తీర్ణం ఉంది. దీని కింద 2,647 ఎకరాల ఆయకట్టుకు సాగు నీరందిస్తుంది.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....**

**ప్రాజెక్ట్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి. ...**

భారీ వర్షాల సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి అన్నారు. జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పరిగి మండల పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్ట్ ను శనివారం సందర్శించారు. ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడు తూ,...భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. మిగతా 3లో



ప్రాజెక్టును పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి.



యూపీహెచ్సీలోని సమస్యలపై సూచనలు చేస్తున్న కలెక్టర్..

మిగతా 3లో

# వర్షంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి ప్రవేశం

▶ టార్పాలిన్ షీట్తో తాత్కాలిక పరిష్కారం ▶ కలెక్టర్ మను చౌదరి ఆకస్మిక తనిఖీ

వాగులు పారితే... ఆ గ్రామాల ప్రజలకు

# తిప్పలు తప్పవా...?

● ప్రతియేటా వర్షాకాలంలో వరదనీరు ఉధృతికి అందుగుల, సుద్దపల్లి, అన్నెబోయిన్పల్లి, నర్సంపల్లి వాగుల గుండా రాకపోకలు బంద్ ● యేండ్ల కాలంగా ఈ వాగులపై వంతెనలు నిర్మించాలన్న మండలవాసుల విన్నపాలు బుట్టదాఖలు ● ప్రతిపాధనలతోనే సరిపెడుతున్న ప్రజాప్రతినిధులు – ఆపై పట్టించుకోని ప్రభుత్వాలు ● వాగుల్లో వరదలొస్తే గాని మా సమస్యలు గుర్తుకురావా సారూ అంటున్న స్థానికులు మిగతా 2లో

# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు

మొదటిపేజీ తరువాయి... అయితే అర్హులైన వారికే కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న వారితో సమానంగా నిరుపేదలు కూడా సన్న బియ్యంతో కూడిన భోజనం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారాన్ని భరిస్తూ అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలని మంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఐకేపీ, మెప్మా ద్వారా లక్ష రూపాయల వరకు రుణాలు కూడా అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేద కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యా బోధన తోపాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని తెలిపారు. ముఖ్యంగా నీటి వసతి, బాలబాలికలకు వేర్వేరుగా టాయిలెట్స్ నిర్మాణానికి రూ.22 కోట్ల నిధులు వెచ్చిస్తున్నామని వివరించారు. రైతులకు కూడా ప్రభుత్వం ఇతోధికంగా మేలు చేకూరుస్తోందని అన్నారు. రైతులు సంప్రదాయంగా వస్తున్న వరి సాగుకు బదులుగా అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోకి రోడ్ల అభివృద్ధికి వంద కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధి రోడ్ల అభివృద్ధికి 25 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ... మండలాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 14,572 కొత్త రేషన్ కార్డులతో పాటు లక్షా 51 వేల మంది కొత్త సభ్యుల పేర్లను రేషన్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న వారందరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. దీంతో రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడిందని తెలిపారు. ఫలితంగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని వెల్లడించిన కలెక్టర్, అర్హులైన వారు ఇంకనూ మిగిలి ఉంటే ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తు



చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, అదే సమయంలో అనర్హులకు కార్డులు రాకుండా పకడ్బందీగా వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయా దశలను అనుసరిస్తూ వెంట వెంటనే బిల్లులను వారి ఖాతాలలో జమ చేస్తున్నామని, ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా, లక్ష రూపాయల రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు.

ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి సన్నబియ్యం అందజేయడం జరుగుతుందని తెలిపారు

దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సన్న బియ్యం అందజేస్తున్న ఘనత మనదే అని ఆయన అన్నారు.

స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఇంకా మూడు మండలాలు, మూడు మున్సీపాలిటీల పరిధిలో మిగిలి ఉన్న రేషన్ కార్డుల పంపిణీ రానున్న వారంలోపు అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందజేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రోడ్ల అభివృద్ధి ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి పారిజాత, సివిల్ సప్లైస్ డీ.ఎం గోపికృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాగులు పారితే... ఆ గ్రామాల ప్రజలకు తిప్పలు తప్పవా...?




వాగులో వరదనీటి ఉధృతికి రాకపోకలు నిలిపివేసిన అధికారులు (ఫైల్ ఫోటో)

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 26):** రంగారెడ్డి, నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల ప్రజలు, వాహనదారుల రాకపోకలకు వీలుగా మాడ్గుల మండలంలోని అందుగుల, సుద్ధపల్లి గ్రామాల వాగులతో పాటు మండలంలోని అన్నెబోయిన్ పల్లి, నర్సంపల్లి గ్రామాల వాగులపై వంతెనలు నిర్మించాలని దశాబ్దాల కాలంగా స్థానికులు చేస్తున్న విన్నపాలు పాలకులు పట్టించుకోకపోవడంతో బుట్టదాఖలవుతున్నాయి. ప్రధానంగా సుద్ధపల్లి వాగుపై వంతెన లేకపోవడంతో వర్షాకాలంలో ఎగువనుండి పారే వరదనీటి ఉధృతికి వివిధ పనులపై నల్లగొండ జిల్లా వింజమూరు సాగర్ హైవే నుండి సుద్ధపల్లి మీదుగా మండలంలోని ఆశిరెడ్డిపల్లి, ఆర్కపల్లి, బ్రాహ్మణపల్లి, మాడ్గులతో పాటు అందుగుల, కూభ్యతాండ, పల్లెతాండ, జర్పులతాండ, పల్గుతాండ తదితర గ్రామాలు, తాండాలకు చెందిన రైతులు, వాహనదారులు మాడ్గుల, నర్సాయపల్లి, కొల్కులపల్లి మీదుగా దూరభారంతో వింజమూరు చేరుకోవాల్సి వస్తున్నది. గతంలో ఈ వాగులో ప్రమాదకర ప్రయాణాలు చేస్తూ పలు ద్విచక్రవాహనాలు, ఆటో వంటి వాహనాలు వరదనీటిలో కొట్టుకుపోగా పలువురు తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. అదేవిధంగా అందుగులతో పాటు అంతంపేట, కూభ్యతాండ గ్రామపంచాయతిలకు చెందిన ప్రజలు బ్యాంకు సేవల నిమిత్తం ఇర్విన్ గ్రామానికి రావడానికి వర్షాకాలంలో నానా ఇబ్బందులకు గురవుతున్నారు. అందుగుల వాగులో వంతెన నిర్మాణం చేపడితే కేవలం 8 కిలోమీటర్ల దూరంలోని ఇర్విన్‌కు ఆయా గ్రామాలు, తాండాల ప్రజలు రాకపోకలు సాగిస్తారు. అంతేగాకుండ ఈ వాగులో వరదనీటి ఉధృతికి వాగు అవతలివైపున పొలాలు ఉన్న రైతులు, వ్యవసాయ పనులకు వెళ్ళే కూలీలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వాగును దాటుతుంటారు. అంతేగాకుండ ఈ వాగుపై వంతెన లేని కారణంగా వర్షాకాలంలో నల్లగొండ జిల్లా ఇదంపల్లి తదితర గ్రామాలు మొదలు నాగర్‌కర్నూల్ జిల్లాలోని చారకొండ, సిరుసనగండ్ల మీదుగా కల్వకుర్తి, దేవరకొండలకు రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు ఆర్కపల్లి, కొత్తబ్రాహ్మణపల్లి, బ్రాహ్మణపల్లి మీదుగా ఇర్విన్‌కు చేరుకుంటారు. అదేవిధంగా మండల పరిధిలోని అన్నెబోయిన్‌పల్లి – కొత్త బ్రాహ్మణపల్లి గ్రామాల మధ్య వాగుపై వంతెన నిర్మించాలని స్థానికులు యేండ్ల కాలంగా కోరుతున్నా ఏ ప్రభుత్వం పట్టించుకోలేదన్న విమర్శలున్నాయి. అదే విధంగా మండల పరిధిలోని ఆర్కపల్లి, పల్గుతాండ, మన్యతాండ, బావోజీతాండ, చౌటకుంటతాండ,



జాల్వంపుతాండ, చెట్లగుట్టతాండల ప్రజలు నర్సంపల్లి మీదుగా గిరికొత్తపల్లి, ఇర్విన్ చేరుకునేందుకు వీలుగా నర్సంపల్లి వాగులో మూడుచోట్ల వంతెనలు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు యేండ్ల కాలంగా కోరుతున్నా ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం మొదలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మాడ్గుల మండలంలోని సుద్ధపల్లి, అన్నెబోయిన్‌పల్లి, అందుగుల, నర్సంపల్లి వాగులపై వంతెనల నిర్మాణానికి కల్వకుర్తి గత ఎమ్మెల్యేలు చల్లా వంశీచంద్‌రెడ్డి, గుర్కా జైపాల్‌యాదవ్‌తో పాటు ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సంబంధిత అధికారులతో ప్రతిపాధనలు సిద్ధం చేయించి ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిసింది. అయినప్పటికి యేండ్లు గడుస్తున్నా నేటికి ఒక్క వాగుపై వంతెన నిర్మాణం జరుగకపోవడంతో తమ సమస్యలు కేవలం వర్షాకాలంలో మాత్రమే పాలకులకు గుర్తుకువస్తుందని, ఆ తర్వాత ఎవరు పట్టించుకోవడం లేదని, ఎడతెరిపి లేకుండా వర్షాలతో వాగుల్లో ప్రయాణాలు తల్చుకొని కలతచెందుతున్నట్లు ఆయా గ్రామాలు, తాండాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మూడు జిల్లాల ప్రజలు, వాహనదారుల ఇబ్బందులను గుర్తించి మాడ్గుల మండలంలోని సుద్ధపల్లి, అందుగుల, అన్నెబోయిన్‌పల్లి, నర్సంపల్లి గ్రామాల వాగులపై వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం సత్వరచర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



నర్సంపల్లి వాగులో వంతెనల నిర్మాణం లేక గోతుల మయంగా రహదారి (ఫైల్)

# ఏసీబీ వలలో చిక్కినట్టే చిక్కి

## తప్పించుకున్న పంచాయతీ సెక్రెటరీ సురేందర్

- పంచాయతీ సెక్రెటరిపై ఏసీబీ అధికారుల కేసు నమోదు
- పరారీలో నిందితుడు సురేందర్



**కొత్తూర్, మేజర్ న్యూస్ ( జూలై 26):** కొత్తూరు మండలంలోని ఇన్ముల్ నర్వ గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేందర్‌పై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు నమోదు చేసింది. ఓ నిర్మాణంపై ఇచ్చిన నోటీసును పక్కన పెట్టేందుకు ఫిర్యాదుదారుడి నుండి లక్ష రూపాయలు డిమాండ్ చేసి, అందులో యాభై వేల రూపాయలు లంచం తీసుకున్నారని ఆయనపై ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు సదరు కార్యదర్శిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకునే ప్రయత్నం చెయ్యగా నిందితుడు పరరాయ్యడు. తన విధిని సక్రమంగా, నిజాయితీగా నిర్వర్తించాల్సిన ప్రభుత్వ ఉద్యోగి లంచానికి పాల్పడినట్లు ఏసీబీ తెలిపింది. శుక్రవారం సాయంత్రం శంషాబాద్‌లోని ఇండియానా హోటల్ సమీపంలో ఫిర్యాదుదారుడి నుండి లంచం మొత్తాన్ని సురేందర్ స్వీకరించి తన టిజి 07 సి 2555 నంబర్ గల మహీంద్రా ఎస్‌యూవీ కారులో సంఘటనా స్థలం నుండి చందానగర్ లోని తన అపార్ట్ మెంట్ కు వెళ్ళాడు. తన కారు తన ఇంటి దగ్గర పార్క్ చేసి తన బామ్మర్ది కార్ తీసుకొని అతనికి కి లంచం డబ్బులు ఇచ్చి అక్కడి నుండి పరారయ్యడు. అయితే, ఏసీబీ అధికారులు కారును, లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుడు సురేందర్ కోసం గాలింపు చర్యలు చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. కానీ శుక్రవారం సాయంత్రం ఏసీబీ రైడ్ జరిగితే శనివారం సాయంత్రం ఏసీబీ ప్రెస్ నోట్ రిలీజ్ చెయ్యడం జరిగింది.

**లంచం అడిగితే సంప్రదించండి:**

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే, ప్రజలు తక్షణమే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు కాల్ చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (తెలంగాణ ఏసీబీ), ఎక్స్‌లో (ఏతెలంగాణ ఏసీబీ ) వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా కూడా ఏసీబీ తెలంగాణను సంప్రదించవచ్చుని..సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ప్రెస్ నోట్‌లో ఏసీబీ స్పష్టం చేసింది.

# యూరియా కొరత వదంతులు నమ్మవద్దు

- ప్రతిపక్షాలు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు
- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి



**కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 26)** యూరియా కొరత వందతుల రైతులు నమ్మవద్దని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ ...ప్రజా ప్రభుత్వం ప్రజలల్లో పెరుగుతున్న సానుకూలతను జీర్ణించుకోలేని ప్రతిపక్షంలోని కొందరు నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని,రైతులు,ప్రజలు ఇలాంటి వదంతులు నమ్మవద్దని, యూరియా సరిపడా ఇస్తుందని రైతులకు కావలసినంతా కొరత లేకుండా ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదిస్తూ, కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తెస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని పాండురంగా రెడ్డి వెల్లడించారు.

కొందరు యూరియా లేదని, రైతులు ఇబ్బంది పడుతున్నారని గంటల కొద్దీ లైన్లలలో నిలబడుతున్నారని ప్రచార మాద్యమాలలో, సోషల్ మిడియాలో విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలకు తెలిసింది గోరంతా తెలియనిది కొండంతలా వ్యవహారిస్తూ,అటు ప్రజలను,ఇటు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం ఇంచార్జ్ కెఎల్‌ఆర్ సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేలా చూసుకోవాలని ఎప్పటి కప్పుడూ మాట్లాడుతున్నారని తెలిపారు. ఇలాంటి వదంతులు నమ్మవద్దని రైతులకు తగినంత యూరియా ఉందని రైతులు పట్టా పాస్ పుస్తకాలు,ఆధార్ కార్డు తీసుకుని వెళ్లి తగినంత యూరియాను తెచ్చుకోవాలని పాండురంగా రెడ్డి కోరారు.

# వర్షంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి ప్రవేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 26):** వర్షాకాలంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వర్షపు నీరు చొచ్చుకురావడం, గోడలు తడిసిపోవడం వంటి సమస్యలను నివారించేందుకు స్లాబ్‌పై టార్పాలిన్ షీట్ వేయించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సూచించారు. శనివారం కూకట్‌పల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ పేషెంట్ల సంఖ్య, వారి నమోదు విధానాన్ని ఆన్లైన్‌లో పరిశీలించారు. కొత్తగా వచ్చే వారికి ఆధార్ నంబర్ ఆధారంగా నమోదు చేస్తామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మమత వివరించారు. ఎన్సీ, బీపీ, షుగర్ వంటి పరీక్షలు రెగ్యులర్ పేషెంట్లకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.సీజనల్ వ్యాధుల నియంత్రణపై చేపట్టిన చర్యల వివరాలను అడిగిన కలెక్టర్‌కు, ఫీవర్ సర్వేలు నిర్వహిస్తున్నట్లు, డెంగ్యూ అనుమానితుల ఇళ్లకు వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, డెంగ్యూ నిర్ధారణ అయితే వారి కుటుంబ సభ్యులందరికీ పరీక్షలు చేస్తున్నట్లు డాక్టర్ మమత తెలియజేశారు.ఆరోగ్య కేంద్రం వెనుక భాగంలో ప్రహరీ గోడకు గేటు అవసరముందని ఆమె వివరించగా, అవసరమైన మరమ్మత్తుల కోసం అంచనా వ్యయాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మెడిసిన్ రూమ్, ల్యాబ్, ఎక్స్‌రే, సీటీ స్కాన్ గదులను కలెక్టర్ పరిశీలించారు.ఈ పర్యటనలో కూకట్‌పల్లి ఎమ్మార్వో స్వామి, మెడికల్ ఆఫీసర్ మమతతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అలుగుపారుతున్న లఖ్నాపూర్ ప్రాజెక్ట్...



అలుగు పారుతున్న లక్నాపూర్ ప్రాజెక్ట్.

*మొదటిపేజీ తరువాయి...* పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, మరియు ప్రాజెక్టుల వద్ద ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే పరిస్థితులు తలెత్తితే, వెంటనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని ఆయా మార్గాలను మూసివేస్తామని స్పష్టం చేశారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇందుకోసం పోలీసులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వర్షాలు ఇంకా కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలి.అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు మానుకోవాలి. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నప్పుడు వాటిని దాటే ప్రయత్నం అస్సలు చేయవద్దు. లోతట్టు ప్రాంతాల మరియు పాత ఇండ్లలలోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలి. ఏదైనా ఆపద ఏర్పడితే వెంటనే పోలీసులకు (డయల్ 100) లేదా స్థానిక అధికార యంత్రాంగానికి సమాచారం అందించాలని, సహాయక చర్యలకు ప్రజలు సహకరించాలనికోరారు. పిల్లలను వర్షపు నీటి ప్రవాహాల వద్దకు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళనివ్వకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

జిల్లా ప్రజలందరూ పోలీసులతో సహకరించి, వర్షాల వల్ల కలిగే నష్టాలను నివారించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రాజెక్ట్ వద్ద నీటిమట్టం, పరిసర ప్రాంతాల్లోని పరిస్థితులను అడిగి



సూచనలు చేస్తున్న జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి.

తెలుసుకొని వర్షాల వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్‌పి శ్రీనివాస్, పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, పరిగి ఎస్ఐ మోహన్ కృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మురుగు కాలువల పూడిక తీత

## మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్ అభినందిస్తున్న ప్రయాణికులు



మురుగు కాలువలను పూడిక తీయిస్తున్న కమీషనర్ జాకిర్ అహ్మద్

వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 26): వికారాబాద్ పట్టంలోని రామయ్య గూడ రోడ్డులో కూరుకుపోయిన మురుగు కాలువ పనులను మున్సిపల్ అధికారులు చేపట్టారు. శనివారం స్వయంగా మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్ దగ్గరుండి పనులను చేయించారు. స్థానిక వ్యాపారస్తులు మురుగు కాలువలపై నిర్మాణాలు చేట్టడడంతో వర్షపు నీరు రోడ్లపై పారుతున్నాయి. పురుషోత్తం ఆసుపత్రి నుండి బీజేఆర్ చౌరస్తా వరకు రెండు వైపులా ఉన్న మురుగు కాలువలను పూడ్చుకుపోవడంతో ప్రయానికులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఈ సమస్య మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్ దృష్టికి వెళ్లడంతో ఆయన రంగంలోకి దిగి పూడ్చుకుపోయిన కాలువలను తీయించారు. దీంతో ప్రయాణికులు మున్సిపల్ కమీషనర్‌ను అభినందిస్తున్నారు. ఇంకా రోడ్డుకు రెండు వైపులా కూడా పూడిక తీత తీయించాలని ఇలా తీయించడం వల్ల మురుగు నీరు రోడ్లపైకి రాకుండా ఉంటుందని తెలుపుతున్నారు. ఈ పనులను పర్యవేక్షించిన వారిలో ఇంచార్జ్ శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ ఏసుదాసు, జావన్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు...



**దౌల్తాబాద్, మేజర్ న్యూస్ (జూలై 26):** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దౌల్తాబాద్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు జంగం వీరన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఓలిగిరి మహిపాల్ మాట్లాడుతూ..... బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వెంటనే క్షమాపణ చెప్పాలి లేనిపక్షంలో పాడి కౌశిక్ రెడ్డి బయట ఎక్కడ తిరిగితే అక్కడ అడ్డుకుంటామని యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జంగం వీరన్న,యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఓలిగిరి మహిపాల్,మాజీ సర్పంచ్ నర్సప్ప,మాజీ సర్పంచ్ రెడ్యానాయక్,మాజీ సర్పంచ్ నరేందర్,యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు చంద్రప్ప,మాజీ ఉప్ప సర్పంచ్ సరోజ కృష్ణ,షఫీ,రమేష్ నాయక్,సూరారం సాయిలు,సి.మహిపాల్,వి. బ్రహ్మానందం,కె.రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### ధారూర్ మండలంలో పర్యటించిన

# నేషనల్ లెవల్ మానెటరింగ్స్ టీం



**ధారూర్,మేజర్ న్యూస్ (జూలై 26):** మండల పరిధిలోని నాగారం గ్రామంలో శనివారం నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు పర్యటించారు.నేషనల్ లెవల్ మానెటరింగ్స్ టీం లీడర్ జోయల్ జోసెఫ్ టీం సభ్యులు నాగారం గ్రామపంచాయతీ ఎంజిఎన్ఆర్ఇజీఎస్ కు సంబంధించిన పనులను పరిశీలించారు. గ్రామపంచాయతీకి సంబంధించిన రికార్డులు, పిఎంజిఏస్ వై కింద మంజూరైన ఇండ్లను పరిశీలించి క్షేత్రస్థాయిలో జరిగిన పనులను కూడా తనిఖీ చేసి, సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. వీరితోపాటు డిఆర్డిఓ, డిఆర్డిఏ శ్రీనివాస్,ఎంపీడీవో నరసింహులు,ఎంపీవో షఫీ ఉల్లా ఖాన్,పంచాయతీ కార్యదర్శి ఆర్.కృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఎస్సీ ఎస్టీ హక్కులకు భంగం కలిగిస్తే

# కఠిన చర్యలు తప్పవు

### ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

*మొదటిపేజీ తరువాయి...* గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ శ్రీను రాథోడ్లు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల హక్కులకు ఎక్కడా భంగం కలిగిన తము ముందుండి పోరాడుతామని, ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. లక్ష్మీ నగర్ లోని బానోతు లక్ష్మీ కి చెందిన ప్లాట్ కు సంబంధించి స్థానికులు ఇబ్బందులకు గురిచేయడం సరైనది కాదని, ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, సురేష్ నాయక్, జోహార్ లాల్ నాయక్, మహిళా రాష్ట్ర అధ్యక్షులు స్వరూప, గుగులోతు సాలమ్మ, బానోతు బన్నీ, కురుషోత్ లక్ష్మీ, లక్ష్మీ పరింగ, ఓయూ జేఏసి అధ్యక్షులు జి.చంటి నాయక్, ప్లాట్ యజమానురాలు బానోత్ బుజ్జి, బానోత్ లక్ష్మీ, నరేష్, బీమ్లు నాయక్, బిచ్చ నాయక్, శ్రీశైలం, బహుజన ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ సుమన్, అధ్యక్షులు రణం తదితరులు పాల్గొన్నారు.

# వైరల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### : వైద్య విద్యాశాఖ సంచాలకుడు డా.నరేందర్ కుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 26):
వైరల్ జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఆరోగ్య పరిస్థితులను సమీక్షించేందుకు శనివారం రాష్ట్ర వైద్య విద్యాశాఖ సంచాలకుడు డా. నరేందర్ కుమార్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. సి. ఉమా గౌరీతో కలిసి కుషాయిగూడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, ల్యాబ్ సదుపాయాలు, మందుల నిల్వలు, శానిటేషన్ చర్యలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో అనేక రకాల వ్యాధులు ప్రబలే అవకాశముండటంతో ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెక్టర్ బోర్న్ వ్యాధుల నియంత్రణాధికారి డా. శ్రీదేవి, కుషాయిగూడ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. రమాదేవి పాల్గొన్నారు. ప్రజలు స్వల్ప లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి
# పిఆర్‌టియు రాజీలేని పోరాటాలు



సభ్యత్వనమోదులో మాట్లాడుతున్న పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి

- ప్రభుత్వం ఆగస్టు 15లోగా అపరిష్కృతంగా వున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి
- సిపిఎస్ రద్దు చేయకుంటే సెప్టెంబర్ 1న పిఆర్టియు ఆధ్వర్యంలో మహాధర్నా
- సభ్యత్వనమోదులో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు సామల మహేందర్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 26): ఉపాధ్యాయులు, ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసే సిపిఎస్‌ను ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని పిఆర్‌టియు ఉపాధ్యాయసంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామల మహేందర్‌రెడ్డి అన్నారు. సిపిఎస్ రద్దు, అపరిష్కృతంగా వున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం ఆగస్టు 15లోగా పరిష్కరించని పక్షంలో పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడంతో పాటు సెప్టెంబర్ 1న హైద్రాబాద్‌లో మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం ఖాయమని ఆయన ఉద్ఘాటించారు. పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం మాడ్గుల మండల కమిటి అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం మాడ్గులలో పిఆర్‌టియు 2025 సంవత్సర సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సామల మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు రాజీలేని పోరాటాలు సాగిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ పిఆర్‌టియు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న 10వేల మంది ఉపాధ్యాయులతో హైద్రాబాద్ ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాకు పిలుపునివ్వనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు దాచుకున్న జడ్‌పి జిపిఎఫ్ సరెండర్ బిల్లులు రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచడం శోచనీయమని, పెంబింగ్ బిల్లులను ఆగస్టు 15 లోపు క్లియర్ చేయకుంటే జిల్లా కేంద్రాలలో పిఆర్‌టియు ఆధ్వర్యంలో మెరుపు ధర్నాలకు రాష్ట్ర శాఖ పిలుపు ఇవ్వబోతుందని మహేందర్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా అనారోగ్య కారణాలతో ఆసుపత్రులకు వెళ్ళిన ఉపాధ్యాయులకు నేటికి మెడికల్ బిల్లులు చెల్లించలేదం లేదని, మెడికల్ బిల్లులు చెల్లించకపోవడంతో ఉపాధ్యాయుల కుటుంబాలు ఆర్థికంగా బలహీన పడుతున్నాయని మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులందరికి అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో వర్తించే విధంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. అంతేగాకుండ కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ 29 రోజుల సమ్మె కాలం జీతం, స్పౌజ్ మ్యూచువల్ బదిలీలతో పాటు సాధారణ బదిలీలు కూడా చేపట్టాలని, కేర్ టేకర్‌ని నియమించాలని ఆయన కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు చెల్లిస్తూ పదోన్నతులు కల్పించాలని, అన్ని గురుకులాల టైం టేబుల్ మార్చాలని, పెండింగ్ డీఏలు అన్ని విడుదల చేసి 2023 పిఆర్సీ ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేగాకుండ ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి పాఠశాలకు హెచ్.ఎం పోస్ట్ మంజూరు చేయాలని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ప్రాథమిక పాఠశాలలో ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని మహేందర్‌రెడ్డి కోరారు.

ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, జిహెచ్‌ఎంలు బాలనారాయణ, పర్వతాలు, పిఆర్‌టియు మాడ్గుల మండల కమిటి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్, అశోక్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు లాలునాయక్, రాష్ట్రకమిటి నాయకులు వి. వెంకటరామిరెడ్డి, కిషోర్, అన్నెపాక రామలింగం, జానకిరామ్, యాదమ్మ, జిల్లా కమిటి నాయకులు కేశవరెడ్డి, నవీన్ రెడ్డి, నవీన్, ప్రభాకర్‌రెడ్డి, మండల కమిటి నేతలు శశికళ, చంద్రశేఖర్, శివకుమార్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఓం నగర్ కాలనీలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి: టీ .శ్యాములు గౌడ్



**గండిపేట్ మేజర్ న్యూస్ (జూలై 26)** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓం నగర్ కాలనీ లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఎస్సీ నీ కలిసి వినతి పత్రాన్ని అందజేసిన ఓం నగర్ కాలనీ అధ్యక్షులు తీగుళ్ల శ్యాములు గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓం నగర్ కాలనీలో విద్యుత్ సమస్యలతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని సత్వరమే పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఎస్సీ రామ్మోహన్ కు వినతి పత్రాన్ని అందజేశామని అన్నారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకొని వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డి ఈ రత్నాకర్ రావు ,ఏడీ.ఈ సత్యనారాయణ, ఏఈ మల్లేష్ రాజ్, లైన్ మాన్ కృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి లక్ష్మణ్, రమేష్, నరసయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వీ విద్యార్థి సదస్సుకు తరలిన కేశంపేట బిఆర్ఎస్ నాయకులు




హైదారాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్రస్థాయి విద్యార్థి సదస్సులో పాల్గొన్న కేశంపేట మండల బీఆర్ఎస్ నాయకులు

కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 26): హైదారాబాద్ లో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్రస్థాయి విద్యార్థి సదస్సుకు కేశంపేట మండల బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీష్‌రావుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో మండల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ ఎంపిపి రవీందర్‌యాదవ్, నాయకులు ఈట గణేష్, మురళీధర్ రెడ్డి, జమాల్‌ఖాన్, ప్రేమ్‌కుమార్‌గౌడ్, సాజిత్, రామ్, రామకృష్ణ, సురేష్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం అభినందనీయం

- ప్రధానోపాధ్యాయులు దేవేందర్ నాయక్
- పులిమామిడి ప్రాథమిక పాఠశాలకు ఆర్‌వో ప్లాంట్‌ను అందించిన మాజీ సర్పంచ్ అనితశ్రీనివాస్




**కందుకూరు, మేజర్‌న్యూస్(జూలై 26):**ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం ఎంతో అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు దేవేందర్ నాయక్ అన్నారు. మండలంలోని పులిమామిడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఒక మెసేజ్‌తో స్పందించిన మాజీ సర్పంచ్ వత్తుల అనిత శ్రీనివాస్ విద్యార్థులకు ఆర్‌ఓ ప్లాంట్‌ను అందించారు. శనివారం పాఠశాలలో 5 వందల లీటర్ల సామర్థ్యం కలిగిన 30 వేల ఖర్చుతో కూడిన విద్యార్థులు శుద్ధి చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రుల తరుపున ఉపాధ్యాయులు మాజీ సర్పంచ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## మృతుడి కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ రూ.5వేల ఆర్థిక సహాయం



మృతుడి కుటుంబీకులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న ట్రస్ట్ ఛైర్మన్ దశరథ్‌నాయక్

**కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 26):**

కడ్తాల్ మండలం చల్లపల్లి గ్రామానికి చెందిన పెద్దమౌని యాదయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ గురువారం ఉదయం మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ శనివారం స్థానిక నాయకులతో కలిసి యాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం యాదయ్య కుటుంబానికి తన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దశరథ్‌నాయక్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా మృతుడి కుటుంబీకులకు చల్లంపల్లి గ్రామ నాయకుడు శివ యాదవ్ 4500 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ప్రియారమేష్, కడ్తాల్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ, చల్లంపల్లి బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, స్థానిక నాయకులు శివ యాదవ్, శ్రీశైలం యాదవ్, సాయిలు, ప్రభాకర్, రామకృష్ణ, నవీన్, శ్రీశైలం, కాళిదాసు, శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

- మాజీ జడ్పీటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి



కాకతీయ హైస్కూల్‌లో లీడర్స్‌గా ఎన్నికైన విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న మాజీ జడ్పీటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు

**కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 26):**

ప్రతి విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని కేశంపేట మాజీ జడ్పీటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని కాకతీయ హైస్కూల్‌లో గత వారం రోజులు నిర్వహించిన ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శనివారం ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రియ, ప్రచారం, ఓటు హక్కు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా స్కూల్ పీపుల్ లీడర్(ఎస్‌పిఎల్), క్లాస్ పీపుల్ లీడర్(సీపిఎల్)లకు నిర్వహించిన ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులను విశాలశ్రావణ్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వాతిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరాధ్యుడి విగ్రహానికి మహాగౌరవం

● నారపల్లిలో సేవాలాల్ మహారాజ్ విగ్రహావిష్కరణ ● గిరిజన హక్కుల కోసం కఠిన చర్యలు తీసుకుంటాం - బక్కి వెంకటయ్య



గిరిజనుల జగద్గురువు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన చైర్మన్ వెంకటయ్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 26): గౌరవ జగద్గురువు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని మేడ్చల్ జిల్లా నారపల్లి - కొర్రెముల గ్రామంలోని లక్ష్మీనగర్ కాలనీలో శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరై కమిషన్ సభ్యులు రమావత్ రాంబాబు నాయక్ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ,..."తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంది. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారి హక్కులను భంగం చేయాలనుకునే వారిపై ఇప్పటికే అనేక కేసులు, శిక్షలు అమలయ్యాయి. ఇకపై కూడా నిర్లక్ష్యం లేకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వర్గాల హక్కులను భంగం చేయాలనుకునే వారిని సహించరాదని ఆదేశాలు జారీ చేశారు. అందరం కలిసి గిరిజనుల అభ్యున్నతికి కృషి చేద్దాం" అని పిలుపునిచ్చారు. భక్తిశ్రద్ధలతో గిరిజన సమాజం ఆరాధించే సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరించడం గర్వకారణమని ఆయన అన్నారు. ఈ ఉత్సవం విజయవంతంగా జరగేందుకు సేవాలాల్ సేవా ఎడ్యుకేషన్ సొసైటీ కీలకంగా వ్యవహరించింది.

కమిషన్ సభ్యులు రమావత్ రాంబాబు నాయక్ మాట్లాడుతూ,...

"గిరిజన హక్కులను దెబ్బతీయాలనుకునే ఎవరినైనా వదిలిపెట్టేది లేదు. ఎస్టీ కమిషన్ పూర్తిగా గిరిజనుల పక్షాన నిలుస్తుంది. బాధిత కుటుంబాలకు చట్టపరమైన న్యాయం కల్పించేందుకు కృషి చేస్తాం" అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షుడు రమణ, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కోఆర్డినేటర్ శీను రాథోడ్ తదితరులు మాట్లాడుతూ,...

"న్యాయబద్ధంగా కొనుగోలు చేసిన ప్లాట్ నెం. 5/A (యజమాని: బానోతు లక్ష్మి) విషయంలో కొందరు గిరిజన హక్కులను ఉల్లంఘిస్తున్నారు. ఇకపై ఈ ప్రాంతంలోని గిరిజన కుటుంబాలకు ఇబ్బందులు కలిగిస్తే తీవ్రంగా స్పందిస్తాం. ఇది వారికి గట్టి హెచ్చరిక" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సురేష్ నాయక్, జోహర్లాల్ నాయక్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు స్వరూప, గుగులోతు సాలమ్మ, బానోతు బన్నీ, కురుషోత్ లక్ష్మి, లక్ష్మీ పరింగ, ఓయూ జేఏసీ అధ్యక్షులు జి. చంటి నాయక్, ప్లాట్ యజమాని బానోతు బుజ్జి, నరేష్, బీమ్లు నాయక్, బిచ్చ నాయక్, శ్రీశైలం, బహుజన ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్ సుమన్, అధ్యక్షులు రణం తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది..అన్నం పరబ్రహ్మ స్వరూపం

## ప్రముఖ పుణ్యక్షేత్రం జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మొదటి శ్రావణ శనివారం పోటెత్తిన భక్తులు



యాలాల మేజర్ న్యూస్ (జూలై 26) తాండూర్ నియోజకవర్గంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటి యాలాల మండలం పరిధిలోని జుంటుపల్లి దగ్గరలో దట్టమైన అడవి ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన స్వయంభుగా వెలసిన రెండవ భద్రాదిగా పిలువబడే జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి, (బ్రహ్మ సూత్రం కలిగిన) శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో మొదటి శ్రావణ శనివారం పోటెత్తిన భక్తులు వివిధ గ్రామలకు చెందిన భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు వంటవారపు చేసుకుని ఉపవాసలు విడిచారు జుంటుపల్లి గ్రామనికి చెందిన కోయిలకొండ అశోక్ దంపతులు అన్నదానం నిర్వహించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ ప్రధానార్చకులు వదిరాజ్ జోషి,వేదమంత్రోచ్ఛారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసిన అనంతరం అలయ చైర్మన్ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు అన్నదానం నిర్వహించిన అశోక్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చేర్మెన్ శ్యాంసుందర్ రావు ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు రాఘవేందర్ రావు,హన్మంత్ రావు,భీములు,ఆంజనేయులు వివిధ గ్రామలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,



# విఏఓ, లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్ష నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలి...

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్





వికారాబాద్, మేజర్ న్యూస్ (జూలై 26):గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్ష నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. శనివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం 27న గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్ష నిర్వహించే కేంద్రాన్ని అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సందర్శించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలని ఆయన అధికారులకు సూచించారు.పరీక్ష కేంద్ర సందర్శనలో ఆర్డీవో వాచ్ చంద్ర, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామిరెడ్డి, డిఎండబ్ల్యుఓ రాజేశ్వరి, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నేమత్ అలీలు ఉన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

## మోమిన్‌పేట్.సి.ఐ జి.వెంకట్



మర్పల్లి పోలీస్‌స్టేషన్ తనిఖీ చేస్తున్న సి.ఐ

**మర్పల్లి మేజర్‌న్యూస్. (జులై26)** సైబర్ నేరాలపట్ల ప్రజలను అప్ర మత్తం చేయాలని గ్రా మాలలో అమాయక ప్రజలను ఆసరగా చేసు కుని సైబర్ నేరగాళ్ళు గాళం వేసిఅమాయక ప్రజల నుండి డబ్బులు కాజేస్తారని మోమిన్‌పెట్ సి.ఐ వెంకట్ యస్. ఐరహుఫ్‌కు,పోలీసు సిబ్బందికి సూచించారు.ప్రజలను ఎవ్వరైనా బ్యాంకు సిబ్బంది అని,లేక మిస్ కాల్ చేసిన ఏలాంటి అనుమానపు కాల్స్ వచ్చిన లిఫ్ట్ చేయకుండా ప్రజలను జాగ్రత పడేలా చైతన్యం చేయాలని ఆయన సూచించారు.వ్యాపారస్తులు,తప్పకుండా తమ తమ వ్యాపారా సంస్థలలో సి.సి టి.వి కెమరాలను అమర్చుకునేలా చూడాలని అలాంటప్పుడు ఏలాంటి దొంగతనాలు జరిగే అవకాశం లేదని వెంటనే దొంగల ఆచూకిని కూడా గుర్ధించ వచ్చుననీ ఆయన తెలిపారు.ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగిన వెంటనే డైల్ 100,కు ఫోన్‌చేసేలా భాదితులను చేతన్యం చేయాలని ఆయన తెలిపారు.బాలికలు లైంగిక వేధింపులకు గురి కాకుండా అటు తల్లి ,తండ్రులను బాలికలను చైతన్యం చేయాలనిఎవ్వరైనా ఈవ్ టీచింగ్‌లకు పాలుపడుతే వారిపట్ల కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు.మందు తాగి డ్రైవింగ్ చేయకూడదని వారి వల్ల అమాయక ప్రజలు ప్రమాదాలకు గురై ప్రాణాల పైకి తెచ్చుకుంటున్నారని.డ్రంక్‌యాండ్ డ్రైవ్ పట్ల కఠిన చర్యలుతీసుకోవాలని ఆయన పోలీసులకు ఆదేశించినట్లు తెలిపారు.

## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు యువతకు

# రాజీవ్ యువ వికాసం అందిస్తాం...

◆ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మొహమ్మద్ హాజీ



**మోమిన్ పెట్,మేజర్ న్యూస్( జూలై 26):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ప్రతి ఒక్క ప్రభుత్వ పథకాన్ని లబ్ధి పొందుతున్నారని మండల ఉపాధ్యక్షులు హాజీ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మోమిన్ పెట్ మండల కేంద్రంలో ప్రతి పేదవాడికి సొంతింటి కలని నెరవేర్చడానికి గౌరవ స్పీకర్ సార్ సహకారంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నామన్నారు. ఈ ఐదేళ్లలో ప్రతి ఒక్క పేదవాడికి ఇందిరమ్మ గృహం వచ్చే విధంగా కృషి చేస్తాను అని తెలిపారు.అదే విధంగా యువతకు ఉపాధి కల్పించే ఆలోచనతో మొదలుపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ప్రతి ఒక్క యువతకు అందే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# గుర్రం శ్రీధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

## - శాలువాతో ఘన సత్కారం



**కీసర,మేజర్ న్యూస్ (జూలై 26):**గుర్రం శ్రీధర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ పిర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి,మాజీ మేయర్ బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి,ప్రముఖ సంఘ సేవకుడు వంశ రాజ్ మల్లేష్, పలువురు మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.శ్రీధర్ రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, "శ్రీధర్ రెడ్డి క్రమశిక్షణ, సమాజ సేవ పట్ల ఉన్న నిబద్ధత ఎంతో అభినందనీయం. పార్టీ కార్యాచరణలో ఆయన పాత్ర ప్రశంసనీయం. ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం" అని అన్నారు.

సూర్య
www.suryaa.com



# రోడ్డు ఎట్లా దాటాలి...?

● శ్రీరామ కాలనీ ప్రధాన రహదారిలో మురుగు నీటితో విద్యార్థుల అవస్థలు ● వర్షాలు కురిసిన, కురువకున్న కాలనీ ప్రధాన రహదారిలో డ్రైనేజీ పొంగుడే...
● తాత్కాలిక పనులు వద్దు శాశ్వత పరిష్కారం చేపట్టండి అధికారులకు శ్రీరామ కాలనీ ప్రజల వినతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 26):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ ప్రధాన రహదారిలో డ్రైనేజీ నీరు చెరువులా తలపిస్తుంది. వర్షాలు కురిసిన కురవకున్న కాలనీలో డ్రైనేజీ మురుగు నీరు పొంగి అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు అనేక అవస్థలు పడుతున్నారు. శ్రీరామ కాలనీ ప్రధాన రహదారిలో మురుగు నీరు రోడ్డు మధ్యలో పారడంతో వాహనదారులు, పాదాచారులు నరకం చూస్తున్నారు. ముఖ్యంగా స్కూల్ కి వెళ్లే విద్యార్థులు ఆ దారి గుండా వెళ్లేందుకు, రోడ్డు దాటేందుకు భయపడుతున్నారు. రోడ్డు ఎట్లా దాటాలని తమ తల్లితండ్రులను ప్రశ్నిస్తున్నారు.ఎందుకంటే స్కూల్ కు వెళ్లాలంటే అదే ప్రధాన రహదారి, ఆ దారిలో మురుగునీరు, దానినీ దాటాలంటే విద్యార్థులకు పెద్ద సమస్యగా మారింది. విద్యార్థులు రోడ్డు దాటాలంటే మురుగు నీటితో సాహసం చేయాల్సిందే, ఎందుకంటే ఉన్న రహదారి మొత్తం మురుగునీటితో ప్రవహిస్తుంది. ఆ సమయంలో మురుగునీరు తమపై పడి దుర్వాసనతో స్కూల్ కు వెళ్లలేని పరిస్థితి నెలకొందని విద్యార్థులు తమ గోడును వారి తల్లిదండ్రులకు చెప్పుకుంటున్నారు. ఇక విద్యార్థుల తల్లిదండ్రులైతే కాలనీలో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. మురుగునీరు రోడ్డుపై నిలువ ఉండి, దోమలు వృద్ధి చెంది రోగాలకు ఆహ్వానం పలుకుతున్నాయని చెబుతున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి శ్రీరామ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని కోరుతున్నారు. గతంలో మున్సిపల్ అధికారులు సిబ్బందితో నెలలో రెండుసార్లు ఇక్కడ అని చేయించడం, రెండు రోజులు డ్రైనేజీ మురుగునీరు రోడ్డుపై పారకుండా ఉంటుందని, మరల రెండు మూడు రోజులకే మురుగు నీరు ప్రధాన రహదారిపై పారుతుందని, మున్సిపల్ అధికారులు ఈ విషయాన్ని గ్రహించాలని స్థానిక ప్రజలు తెలిపారు.



## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చే మహిళా సంఘాల సభ్యులకు రూ. 5.50 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ



**గండిపేట్ మేజర్ న్యూస్( జూలై 26)**
మహిళా సంఘాల సభ్యులకు 5. 50 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. శనివారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వీట్ అండ్ ఫుడ్ ఫెస్టివల్ ను మహిళా సంఘాల సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. మహిళా సంఘాల కృషిని అభినందించారు.మహిళా సంఘాలకు ఆర్థిక చేయూతనిచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 . 50 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల అందజేస్తుందని వెల్లడించారు .మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంఘాలు స్వయం సహాయక బృందాలుగా ఏర్పడి, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం, సొంత కాళ్లపై నిలబడటానికి ప్రయత్నించడం చాలా అభినందనీయం అని కొనియాడారు. ప్రభుత్వం కూడా మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, వారికి వడ్డీ లేని రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని, మహిళలు మరింత ఆర్థిక అభివృద్ధిని సాధించాలని కోరారు. ఇలాంటి స్వీట్ అండ్ ఫుడ్ ఫెస్టివల్స్ మహిళల నైపుణ్యాలను ప్రదర్శించడానికి వారి ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేయడానికి చక్కటి వేదిక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి జె యం సి ప్రత్యేక అధికారి పి శ్రీధర్, కమిషనర్ శరత్ చంద్ర, పిఏసిఎస్ చైర్మన్ రాందాస్ ముదిరాజ్, ఏ ఎం సి డి చంద్రశేఖర్ రెడ్డి, పిడి మెప్మా అధికారి వెంకటనారాయణ, మేనేజర్ పర్వతాలు, శ్రీలత మెప్మా అధికారులు, స్థానిక కార్పొరేటర్లు, మహిళా సంఘాల నాయకురాళ్ళు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాన్ని పరమార్శించిన కాంగ్రెస్ నాయకులు



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 26) : మండల పరిదిలోని వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన బంగారు గడ్డ జానయ్య గత వారం రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. మృతుడు జానయ్య దశదినము కర్మ సందర్భంగా వెంకట్రావుపేట్ కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. జానయ్య మృతి విషయం మాజీ ఎంపీపీ లక్ష్మి దేవి రఘురాములు ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3వేల రూపాయలు, శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి 4వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాంలు, మాజీ ఉప సర్పంచ్లు సురేందర్, మొక్తాల రవి, మాజీ వార్డు సభ్యులు కంతం లచ్చయ్య, బోడ వెంకటయ్య, నాయకులు ఇమ్మిడి రాములు, అవంచ వెంకట్ రెడ్డి, కంతం సుధాకర్, బోడో హుస్సేన్, తోట జంగయ్య, తోట యాదయ్య, మోకరాల సత్యనారాయణ గౌడ్, ప్రకాష్ గౌడ్, కంతం ప్రశాంత్, మిన్నాళ్ల మహేష్, బొచ్చు రాములు, బంగారుగడ్డ వెంకయ్య, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు




పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నేత రఘు

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 26):**
హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై షాద్‌నగర్ నియోజకవర్గంలోని పలు పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇందులో బాగంగా షాద్‌నగర్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.వివరాలిలా ఉన్నాయి... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం కాంగ్రె స్ పార్టీ నాయకుడు పి. రఘు షాద్‌నగర్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు 352, 353(2), 356(2) పలు బీఎన్ఎస్ సెక్షన్ల కింద 748/2025 ద్వారా కేసు నమోదు చేశారు.

## రైతులకుసరిపడా యూరియా అందుబాటులో రైతులు ఎవరు ఆందోళన చెందవద్దుఏడిఏ శోభారాణి



**ఆమనగల్లు, మేజర్ న్యూస్, (జులై 26) :**
రైతులు యూరియా కోసం ఆందోళ న చెందవద్దని సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని యూరియా సరఫరా విషయంలో రైతులు యూరియా కొరత అపోహలు నమ్మవద్దని ఆమనగల్లు వ్యవసాయ సహాయ సంచాలకులు శోభారాణి తెలిపారు. శనివారంఆమనగల్లు డివిజన్ పరిధిలోని తలకొండపల్లి, కడ్తాల్, ఆమనగల్లు, మాడ్గుల మండలాల్లో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (ప్యాక్స్ )మరియు రైతు సేవ కేంద్రాల (ఆగ్రోస్ ) ద్వారా రైతులకు సరిపడా యూరియా ను ప్రభుత్వం మార్కఫెడ్ ద్వారా క్రమం తప్పకుండా సరఫరా చేస్తుందని ఆమె తెలిపారు. అంతేకాకుండా మన గ్రోమోర్ కేంద్రాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియ లభిస్తుందని ఆమె తెలిపారు. రైతు సోదరులు యూరియా పంపిణి విషయంలో ఆందోళన చెందవద్దని ఏడిఏ శోభారాణి తెలిపారు.

## మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం

### 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్



**జల్ పల్లి, మేజర్‌న్యూస్(జూలై26):**
మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారమని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో మున్సిపల్ కమిషనర్ వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో కలిసి మొత్తం 268 మొక్కలు నాటి, వాటిని సంరక్షించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కను పెరిగే వరకు సంరక్షించాలన్నారు. ప్రాణవాయువు దక్కాలంటే పచ్చదనం కీలకమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు. పచ్చదనంతో ఫరీఢవిల్లేలా వన సంరక్షణకు జల్ పల్లి ప్రజలు పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన మహోత్సవ ఇంచార్జ్ సుధీర్, పర్యావరణ శాఖ అధికారి ఎం శ్రీనివాస్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

**- అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**



**షామీర్‌పేట,మేజర్ న్యూస్ (జూలై 26):** పిల్లలకు వ్యాధులు వేధించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రాధిక గుప్తా సూచించారు. శనివారం ఆమె తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని షామీర్‌పేట మండల ప్రజా పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్.ఆర్. జ్యోతి, ఇంచార్జ్ డిప్యూటీ డబ్ల్యూ.ఓ. శారద ఆమెతో కలిసి పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో ప్రతి రోజు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య, బోధన విధానాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో ముచ్చటించి వారి అభిప్రాయాలు పొందారు. వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడంలో రాజీపడకూడదని అధికారులను ఆదేశించారు. తరగతి గదులు, వంటగది, పాఠశాల ప్రాంగణాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. పాఠశాలలో పలు మరమ్మత్తులు అవసరమని ఉపాధ్యాయులు తెలిపిన నేపథ్యంలో, అవసరమైన నిధుల కోసం అంచనాలు సిద్ధం చేసి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు. అలాగే, పాఠశాల ఆవరణలో అంగన్వాడీ కేంద్రం నిర్వహణ కోసం ఒక గదిని కేటాయించాల్సిందిగా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నియంత్రణ కోసం కట్టు దిట్టమైన చర్యలు...

**సైబర్ వారియర్లకు ప్రత్యేక శిక్షణ**

**రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖగొయల్ వెల్లడి**



**తాండూరు, మేజర్ న్యూస్(జూలై 26):** సైబర్ నేరాల నియంత్రణ కోసం అన్నీ కోణాల్లో కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖగొయల్ పేర్కొన్నారు. టీజిసిఎస్‌బి ఆధ్వర్యంలో సైబర్ వారియర్లు, సైబర్ సెక్యూరిటీ విభాగంలో పనిచేసే అధికారులు, సిబ్బందికి. హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్‌లో గల కామాండ్ కంట్రోల్‌లో ఆమె శిక్ష ణ కార్యక్రమాన్ని ప్రారంబించారు. శిఖగొయల్ మాట్లాడుతూ....సైబర్ నేరాల నియం త్రణ కోసం అన్నీ చర్యలు తీసుకుంటూ, నేరాలను ఎప్పటికప్పుడు కట్టడి చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో, సైబర్ నేరాల నియంత్రణలో వివిధ జిల్లాల నుంచి ఉత్తమ ప్రతిభ కనబరచిన ఇరవై ఐదు మంది సైబర్ వారియర్ల తో పాటు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్స్ నుండి ఎంపికైన పదిహేను మంది అధికారులను ఎంపిక చేసి నగదు ప్రోత్సహకం, మరియు ప్రశంస, పత్రాలు అందించారు. ఇందులో భాగంగానే వికారాబాద్ జిల్లా తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సైబర్ వారియర్ మహేష్ కుమార్‌కు డైరెక్టర్ శ్రీమతి శిఖగొయల్ ప్రశంశ పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్‌ను తాండూరు డిఎస్‌పి బాలకృష్ణ రెడ్డీ, తాండూరు టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్.ఎచ్.ఓ) సంతోష్ కుమార్‌తో పాటు సిబ్బంది అభినందించారు.

# జిల్లా కలెక్టర్ స్పందించి స్కావెంజర్ డబ్బులు విడుదల చేయాలి...

- **317 జిఓతో స్థానికతగా కోల్పోయిన వారిని సొంత జిల్లాలకు పంపాలి**
- **మోడల్ స్కూల్ కేజీబీవీ**
- **ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి**
- **టీఎస్ యుటిఎఫ్ డిమాండ్**




**బంటారం, మేజర్ న్యూస్ (జూలై 25) :** వికారాబాద్ జిల్లాలో పాఠశాలలో గత సంవత్సరము నుండి పాఠశాల పారిశుద్ధ కార్మికుల పారితోషకంను జిల్లా కలెక్టర్ వెంటనే విడుదల చేయాలని, 317 జీవోతో స్థానిక స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు వారి సొంత జిల్లాలకు పంపాలని, జిల్లాలో 610 జీవోను అమలు చెయ్యాలని మోడల్ స్కూల్ కేజీబీవీ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలని టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.వెంకటరత్నం తెలిపారు.బంటారం మండలంలోని శనివారం వివిధ పాఠశాలల్లో పర్యటించి సంఘ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత విద్యా సంవత్సరం పాఠశాలలో పారిశుద్ధ కార్మికుల నియమించబడిన వారికి పారితోషకము మూడు నెలలకి ఇచ్చి ఇప్పటివరకు ఎనిమిది నెలల పారితోషకం ఇవ్వడంలో జిల్లా విద్యాశాఖ ,జిల్లా కలెక్టర్ తాత్సారం చేస్తున్నారని రాష్ట్రంలో అన్ని జిల్లాలకు పారిశుద్ధ కార్మికుల పారితోషకం ఇచ్చి ఒక వికారాబాద్ జిల్లాకే ఇవ్వకపోవటం ఏమిటని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వము తీసుకొచ్చిన 317 జీవోను సవరిస్తానని అధికారంలోకి వచ్చి కేవలం మ్యూచువల్ భార్యాభర్తల బదిలీలనుకు అనుమతించి స్థానికత కూలిపోయిన ఉద్యోగ ఉపాధ్యాయులను గుర్తించకపోవడం ఏమిటని ఇప్పటికే వికారాబాద్ జిల్లాలో నిరుద్యోగంతో యువకులు కొట్టుమిట్టాడుతున్నారని జిల్లాలో స్థానికేతరులు చేయడం వల్ల నిరుద్యోగ సమస్య తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉందని జిల్లాలోని ప్రజా ప్రతినిధులు ఆలోచించి జిల్లా నిరుద్యోగ సమస్య తీవ్ర రూపం దాల్చకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సి. వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, నవాబ్ పేట అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రవీందర్, పి.పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడిపై పోలీసులకు సంజీవరెడ్డి ఫిర్యాదు



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 26):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి శనివారం ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ లో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్తీక్ తో సీఐ పరశురామును కలిసి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రఫీయుద్దీన్, కృష్ణ, సల్మాన్ రాజ్, సాయికుమార్ ఉన్నారు.

## కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ



యాలాల మేజర్ న్యూస్ :(జూలై 26) కేంద్రంలో గల కేజీబీవీలో బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం,సిఈసి గ్రూప్ తెలుగు మీడియంలో 16 ఖాళీగా ఉన్నాయని స్పాట్ అడ్మిషన్లకై దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎస్ ఓ మంగమ్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆసక్తి గల పదో తరగతి విద్యార్థినిలు టిసి,బోనఫైడ్ కులం ఆదాయం ధ్రువపత్రాలతో పాటు ఆధార్ కార్డు,పాస్ పోర్టు సైజ్ ఫోటోలతో రాగలరని ఈ సమాచారం కోసం ఫోన్ నంబన్ 7660986838,9505081830,7702959689 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

## విద్యార్థులకు ఊరట - పాఠశాలకు మద్దతుగా ఎంసీఓ ఎంపీపీఎస్ అహ్మద్‌గూడలో సహాయ సామగ్రి పంపిణీ



కీసర,మేజర్ న్యూస్ (జూలై 26):మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అహ్మద్‌గూడ వీకర్ సెక్షణ్ కాలనీలో శనివారం ఎంసీఓ (మై కంప్లైంట్స్ ఆఫీస్) అనే ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ ఆధ్వర్యంలో సహాయ కార్యక్రమం నిర్వహించబడింది. పాఠశాల అవసరాల నిమిత్తం ఉపయుక్తమైన సామగ్రిని అందించడంతో పాటు, విద్యార్థులకు శిక్షణోపయోగ వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ తరపున పాఠశాలకు అందించిన **ముఖ్యమైన వస్తువులు:** 6 నీల్‌కమల్ కుర్చీలు, 120 స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, ఎలక్ట్రిక్ బెల్, టీవీ, ప్రింటర్, మైక్, మ్యూజిక్ సిస్టమ్, స్టేషనరీ, క్రీడా సామగ్రి, మెడల్స్. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనానికి తోడ్పాటు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఇఓ జమ దగ్ని మాట్లాడుతూ,.. “ఇలాంటి సంస్థల భాగస్వామ్యం వల్ల ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయి” అని పేర్కొన్నారు. ఆయన సహకారానికి పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.ఎంసీఓ సంస్థ తరపున బాపిరాజు (మేనేజర్), కిరణ్ కుమార్‌తో పాటు బృందం సభ్యులు పాల్గొన్నారు. వారు విద్యార్థుల కోసం చిత్రలేఖన పోటీ నిర్వహించి, మొక్కల నాటకంలో చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థుల అభివృద్ధికి సంస్థ అందించిన ఈ సహకారానికి పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# చక్రాల కింద నలిగి... ప్రాణాలు వదిలి

● రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురు దుర్మరణం
● అందరినీ కలిచివేసిన విషాద సంఘటన





లారీచాక్రాల మద్యన పడి మృతి చెందిన మైత్రి

షాద్‌నగర్ పట్టణంలో లారీ డీకొనడంతో తండ్రి మచ్చేందర్ అక్కడికక్కడే మృతి



తండ్రి, కూతురు ఫైల్ ఫోటో

**షాద్‌నగర్, మేజర్ న్యూస్ ( జూలై 26) :** ఒక్కగానొక్క కూతిరిని అల్లారు ముద్దుగా పెంచుకున్నారు.. ఉన్నత చదువులు చదివించాలని అనుకున్నారు.. ఇందులో బాగంగానే ఆమేను కళాశాలకు పంపే క్రమంలో తండ్రి బైకుపై తీసుకెళ్తుండగా లారీ రూపంలో వచ్చిన మృత్యువు వారిని కబళించింది. అందరు చూస్తుండగానే క్షణాలలో లారీ చక్రాల క్రింద పడి ఆ తండ్రి కూతురు ప్రాణాలు విడిచారు. ఈ హృదయవిదారకర సంఘటన షాద్‌నగర్ పట్టణంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. శంషాబాద్ మండల పెద్ద షాపుర్ గ్రామానికి చెందిన మచ్చేందర్ (42) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ తన బార్యతో పాటు తన ఒక్కగానొక్క కూతురు మైత్రి(20)తో కలిసి షాద్‌నగర్ పట్టణంలోని శ్రీనివాస కాలనీలో తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నారు. మైత్రి శంషాబాద్‌లోని వర్ధమాన్ కళశాలలో బీటెక్ చదువుతుంది. నిత్యం తన కూతరిను కళాశాలకు పంపించడానికి తండ్రి మచ్చేందర్ ఇంటి నుండి బైకుపై తీసుకెళ్ళి షాద్‌నగర్ బస్టాండ్‌లో వదిలెసేవారు. ఇందులో బాగంగానే శనివారం ఉదయం మచ్చేందర్ తన కూతరు మైత్రిని బైకుపై ఎక్కించుకుని షాద్‌నగర్ బస్ స్టేషన్‌లో విడిచిపెట్టడానికి వెళ్తున్న క్రమంలో పట్టణ ముఖ్యకూడలిలో అతి వేగంగా వచ్చిన ట్యాంకర్ లారీ వారిని డీకొట్టింది. దీంతో తండ్రి, కూతరు ఇద్దరు లారీ క్రింద పడ్డారు. సంఘటన స్థలంలోనే కాసేపు రక్షించమని అందరిని వేడుకున్నారు. ప్రమాద ఘటన తీవ్రస్థాయిలో ఉండడంతో వారు కొద్దిసేపట్లోనే మరణించారు. అందరు చూస్తుండగానే తండ్రి కూతురు మృతి చెందిన విషాద సంఘటన ప్రజలందరిని కలచివేసింది. మచ్చేందర్ బార్య లావణ్య ఫిర్యాదు మెరకు ఎస్సై సుశీల కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు...

● ఈనెల 25 నుండి 31 వరకు
● కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇశ్రత్



**శామీర్ పేట,మేజర్ న్యూస్(జూలై 26)** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (జగదీర్ గుట్ట) శామీర్ పేట లో 2025-26 సంవత్సరానికి గాను స్పాట్ అడ్మిషన్లు ఈనెల 25 నుండి 31 వరకు కలవని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇశ్రత్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కళాశాలలో బీఎస్సీ (బి జెడ్ సి, ఎం జెడ్ సి, ఎం ఎస్ డి ఎస్, ఎమ్మెస్సీఎస్, ఏఐఎంఎల్) కోర్సులలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన షెడ్యూల్ క్యాస్ట్(ఎస్ సి) మహిళ అభ్యర్థులకు అడ్మిషన్ కలవని, ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 31 లోపు పదవతరగతి, ఇంటర్మీడియట్ మార్కుల మెమోలు, క్యాస్ట్, ఇన్ కామ్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్, ఇంటర్మీడియట్ టిసి, 8 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో సిద్దిపేట హైవే,శామీర్ పేట విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

### ఈనెల 31వరకు విద్యార్థులు

# దోస్త్ దరఖాస్తు చేసుకోవాలి



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచనలత

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 26) :** ఈనెల 31వరకు దోస్త్ వెబ్‌సైట్‌లో విద్యార్థులు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచనలత శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న డిజిటల్ ఆన్‌లైన్ స్టూడెంట్ అడ్మిషన్ (దోస్త్) వెబ్‌సైట్ ద్వారా డిగ్రీ అడ్మిషన్ల ప్రత్యేక దశ ప్రారంభించిందని, జూలై 31వరకు చివరి గడువు ఉందన్నారు. ఆగస్టు 3న సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ భవిష్యత్ కోసం ప్రత్యేక దశను వినియోగించు కోవాలన్నారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బికాం(కంప్యూటర్, జనరల్), బీఏ, బీఎస్సీ (ఫిజికల్ సైన్స్) బీఎస్సీ(లైఫ్ సైన్స్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మరిన్ని వివరాలకు 8328176599,9490117490ను సంప్రదించాలని సూచించారు.

# పెద్దేముల్ మండలంలో నీట మునిగిన పంటలు

### ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వినతి



కురిసిన వర్షాలకు నీట మునిగిన పంలు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 26):** నాలుగు రోజుల నుండి ఎడతెరపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దేముల్ మండలంలో సాగుచేసిన పంటలు నీటిలో మునిగాయి. దీంతో రైతులు ఏమి చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. విత్తనాలు నాటిన తరువాత అనుకున్న సమయాలకు వర్షాల కోసం ఎదురు చుస్తే, భారీ వర్షాలు ఉన్న పంటలు కూడ పాడుచేస్తున్నాయని పెద్దేముల్ మండలంలోని గోపాల్‌పూర్, రుద్రారం, మంబాపూర్, ఇందూరు, హన్మాపూర్, గిర్మాపూర్‌తో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. ఇదే వర్షాలు మళ్లీ మూడు రోజులు కురిసన లోతట్టు ప్రాంత పంట పోలాలతో పాటు ఉన్న పంటలు కూడ ఎర్రబారి పావయ్యో అవకాశాలున్నాయని రైతులు అంటున్నారు. ఇప్పటికే నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంత భూముల్లో నీరు చేరి సాగుచేసిన పత్తి, కంది, పెసన, మినుము పంటలు పాడయ్యాయని, ఇప్పటికైన వర్షాలు తగ్గితే తప్ప మరోఅవకాశం లేదని అంటున్నారు.ఇంక మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నాయని చెప్పడంతో రైతులు ఏమి చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. పెద్దేముల్ మండలంలో రైతులు వేల ఎకరాల్లో పత్తి, కంది పంటలు అధికంగా సాగుచే శారు. ప్రతి ఏటా విత్తనాలు నాటిన తరువాత భారీ వర్షాలు పడి సాగుచేసిన పంటలు పూర్తిగ పాడవుతు న్నాయని రైతులు వాపోతున్నారు. పెద్దేముల్ మండ లంలో 100కు 100శాతం రైతులు వ్యవసాయం పై ఆదార పడి జీవనం సాగిస్తున్నారు. ఉన్న పంటలు పాడైతే తమకు వలసలు తప్ప మరో మార్గం లేదని అంటున్నారు.

# శిథిలావస్థలో హుసేన్‌పూర్ పాఠశాల




హుసేన్‌పూర్ ప్రాథమిక పాఠశాల

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 26):** ఎడతెరిపి లేని భారీ వర్షాలతో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాల్లో భయాందోళన నెలకొంది. కొడంగల్ మండలంలోని హుసేన్‌పూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో ఉండటంతో కురుస్తున్న వర్షాలకు శనివారం పైకప్పు పెచ్చులూడి కింద పడ్డాయి. ఏ సమయంలో ఎక్కడ పెచ్చులూడి పడతాయోనని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరారు.



పైకప్పు పెచ్చులూడి పడిన దృశ్యం

# ద్యావరి క్రిష్ణారెడ్డి ఇంట్లో విరబూసిన బ్రమ్మకమలం



**పెద్దేముల్, మేజర్ న్యూస్ (జులై 26):** పెద్దేముల్ గ్రామానికి చెందిన ద్యావరి క్రిష్ణారెడ్డి ఇంట్లో పవిత్రమైన బ్రమ్మకమలం విరబూసింది. దీంతో ఎంతో శుభకరమని పెద్దలు అంటున్నారు. శుక్రవారం సాయంత్రం విరబూయడంతో శనివారం శ్రావణ మాసం మొదటి శనివారం సందర్భంగా ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో బ్రమ్మ కమలంకు పూజలు చేసి ఇతర పూజ కార్యక్రమాలకు వాడుకోవడం జరిగిందని, ఏడాదికి ఓ సారి బ్రమ్మకమలం విరబుస్తుందని ద్యావరి కిష్ణారెడ్డి తెలియచేశారు. ప్రతి ఏటా జూలై, అగస్టు మాసంలో బ్రమ్మకమలం పూస్తుందన్నారు. నివాసంలో బ్రమ్మకమలం వికసించడంపై సంతోషం వ్యక్తం చేశారు.ఇంటి పరిసరాల ప్రజలు వికసిందచిన బ్రమ్మకమలం పూలు చూసి ఎంతో ఆంతోషం వ్యక్తం చేశారు.అత్యంత పవిత్రమైన ఈ బ్రమ్మకమాలాలు హిమాలయాల్లో వికసిస్తాయని పండితులు చెబుతారు. రాత్రిళ్లు మాత్రమే విరబూస్తాయని అంటుంటారు.ఇండ్లల్లో బ్రమ్మక మలాలు విరబూయడం అదృష్ట ఘటంగా నిలచింది.

# తాండూరుకు 29న డిప్యూటీ సీఎం, స్పీకర్,మంత్రి,తదితరుల రాక

**● ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల తోపాటు ఆరు సబ్ స్టేషన్‌ల శంకుస్థాపన ● అన్ని ఏర్పాట్లకు శ్రీకారం చుట్టిన అధికారులు ● ఎమెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో చాకచక్యంగా ఏర్పాట్లు.**

తాండూరు మేజర్ న్యూస్(జూలై 26):
వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంకు ఈ నెల 29వ తేదీ మంగళవారం నాడు పలువురు రాష్ట్ర ప్రముఖులు రానున్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు,ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,తదితరులు రానున్నారు.తాండూరు నియోజకవర్గం యాలాల మండల పరిధిలోని దౌలాపూర్ దగ్గర రెండు వందల కోట్ల రూపాయల తో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారు.అలాగే ఆరు సబ్ స్టేషన్ లను కూడా శంకుస్థాపన చేయనున్నారు.సబ్ స్టేషన్ లకు సంబంధించి దాదాపుగా ఇరవై కోట్ల రూపాయలు ఖర్చు కానున్నాయి.ఈ శంకుస్థాపన కార్యక్రమాలు జుంటిపల్లి దగ్గర గల శ్రీరామస్వామి దేవాలయం దగ్గర ఒకే చోట శిలపలకాలు ఏర్పాటు చేసి శంకుస్థాపన చేయనున్నారు.ఇందులో కొండా పూర్,చెంగేష్ పూర్,బెల్కాటూర్, ఆజీపూర్, నారాయణపూర్ గ్రామాలకు సంబంధించిన సబ్ స్టేషన్ లను శంకుస్థాపన చేయనున్నారు.ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పర్యవేక్షణ చేస్తున్నారు. మనోహర్ రెడ్డి కృషి ఫలితంగానే ఈ సబ్ స్టేషన్ లు మంజూరు అయ్యాయి.ఇందుకు సంబందించిన ఏర్పాట్లకు అధికారులు శ్రీకారం చుట్టారు.వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాపన చేయడానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం తోపాటు స్పీకర్ పలువురు మంత్రులు తాండూరు రానున్నట్లు



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు శనివారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళా శక్తి గ్రూపులకు మరింత తోడ్పాటు

**● అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ● తూముకుంటలో ఫుడ్ ఫెస్టివల్ స్టాళ్ల సందర్శన, పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్ల పంపిణీ**



పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లు అందజేస్తున్న అదనపు కలెక్టర్..



ఫుడ్ స్టాల్‌ల పరిశీలన చేస్తున్న అదనపు కలెక్టర్..

**షామిర్ పేట,మేజర్ న్యూస్ (జూలై 26):**
స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడు తోందని అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు. శనివారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళ శక్తి గ్రూపుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ స్టాళ్లను మున్సిపల్ కమిషనర్ ఎం. ఎన్. ఆర్. జ్యోతితో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా స్టాళ్లలో ఏర్పాటు చేసిన వివిధ వంటకాలను పరిశీలించిన ఆమె, స్వయం సహాయ క సంఘాల సభ్యులు ఆర్థికంగా బలపడేందుకు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. అలాగే మహిళా శక్తి గ్రూపులకు క్యాంటీన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆదాయ మార్గాలు కల్పించామని వివరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ చేసిన అదనపు కలెక్టర్, వారంతా వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మున్సిపల్ ఇంజినీర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# పోచారం మున్సిపాలిటీ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు

## తెలిపిన మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 26) :
తెలంగాణ సాంస్కృతి సంప్రదాయలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరు భక్తి శ్రద్దలతో జరువుకోవాలని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి కోరారు. నేడు పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ, రాజీవ్ గృహకల్ప, యంనంపేట్, పోచారం, కాచవాని సింగారం ఆషాడం బోనాల పండుగ సందర్భంగా మున్సిపాలిటీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులు ప్రబలకుండా, ఇతర సమస్యలు దరిచేరకుండా కాపాడాలంటూ అమ్మవారిని ప్రార్థించే ఈ బోనాల పండుగ ప్రజల ఐక్యమత్యానికి ప్రతీక అని కొనియాడారు. గ్రామ దేవతలకు ప్రతి ఒక్కరు భక్తి శ్రద్దలతో బోనాల నైవేద్యం సమర్పించాలని, గ్రామ దేవతల చల్లన్ని చూపు మున్సిపాలిటీ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని, దీనితో ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. వర్షాలు బాగా కురవాలని, పాడిపంటలు వృద్ధి చెందాలని, అందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తూ ఈ బోనాల పండుగను అందరూ ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.







పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి





# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## కమిషనర్ పవన్ కుమార్



**సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ పవన్ కుమార్**

**శామీర్ పేట,మేజర్ న్యూస్,(జూలై 26):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ పవన్ కుమార్ అన్నారు. వందరోజుల ప్రణాళికలో భాగంగా శనివారం మూడు చింతల పల్లి పురపాలక సంఘం ఆద్రాస్ పల్లి గ్రామంలో నర్సరీని పరిశీలించి, మొక్కలు నాటి, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ పవన్ కుమార్ మాట్లాడుతూ...... వర్షాకాలంలో సీజనల్ వ్యాధు లు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్ర త్తలు తీసుకోవాలని, మన ఇంటితోపాటు, చుట్టుపక్కల ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కళాశాల్లో స్వచ్ఛందంగా కంటి వైద్య శిభిరం




**కీసర,మేజర్ న్యూస్,(జులై 26):**
కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాల్లో విద్యార్థుల కోసం ఉచిత వైద్య శిబిరంను కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసింది. ఇంటర్, డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆరోగ్య జాగ్రత్తల విషయంలో తమ కళాశాల ఎప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూనే ఉంటుందని కళాశాల చైర్మన్ ఎండి.మదార్ తెలియజేశారు. సోలిస్ కంటి ఆసుపత్రి, శ్రీ ఆదిత్య హాస్పిటల్స్, సెలబ్రిటీ డెంటల్ క్లినిక్ వారి సంయుక్తంగా కళాశాల్లో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో శ్రీ ఆదిత్య హాస్పిటల్ డా. భాస్కర్, డా. ప్రవీణ్, డా.శ్రీధర్, సెలబ్రిటీ డెంటల్ వైద్యులు డా.స్వాతి, మేనేజింగ్ డైరక్టర్ అశోక్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిపై అసభ్య వ్యాఖ్యలు

**● కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోండి ● జవహర్‌నగర్, కీసర పోలీసులకు యువజన కాంగ్రెస్ ఫిర్యాదు**




**కీసర, మేజర్ న్యూస్, (జూలై 26):**
ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పై అసభ్య వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ నేతలు శనివారం జవహర్‌నగర్, కీసర పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా దమ్మాయిగూడ మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కందాడి శ్రవణ్ రెడ్డి, జవహర్‌నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వినయ్, మేడ్చల్ అసెంబ్లీ వైస్‌ప్రెసిడెంట్ కావడి రాజేశ్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ వైస్‌ప్రెసిడెంట్ బి. వంశీ తదితరులు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు పత్రాలను అందజేశారు. వారితో పాటు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు."ప్రజా ప్రతినిధిగా ఉండి ముఖ్యమంత్రి గౌరవాన్ని కించపరిచేలా మాట్లాడటం తగదు. ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో అపశృతి కలిగించేలా ఉన్నాయి. కౌశిక్ రెడ్డిపై తగిన విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని వారు పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com

# పరిగి సబ్ జైల్ లో "న్యాయ సహాయ క్లినిక్ " ను ప్రారంభించిన జిల్లా జడ్జి శ్రీనివాస్ రెడ్డి...



న్యాయ సహాయ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న జిల్ జడ్జి శ్రీనివాస్ రెడ్డి.

**పరిగి. మేజర్ న్యూస్ (జూలై 26).** పరిగి సబ్ జైల్ లో ఖైదీల న్యాయ సహాయ క్లినిక్ ను డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ వెంకటేశ్వర్లు, కొడంగల్ జడ్జి శ్రీరామ్‌తో కలిసి శనివారం వికారాబాద్ జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్, డి ఎల్ ఎస్ ఏ చైర్మెన్ సున్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పరిగి జైలులో ఉన్న ఖైదీలు ఈ క్లినిక్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జైలులో ఉండి బెయిలు రానివారు ఈ న్యాయ సహాయం పొందవచ్చు అన్నారు. ఈ క్లినిక్ లో డిఫెన్స్ న్యాయవాదులు అందుబాటులో ఉండి ఉచిత న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. పరిగి, తాండూర్, కొడంగల్, వికారాబాద్



న్యాయ సహాయ క్లినిక్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా జడ్జి శ్రీనివాస్ రెడ్డి.

కోర్టులలో ఖైదీలుగా ఉన్నా పరిగి సబ్ జైలులో ప్రతి కోర్టుకు సంబంధించిన ఉచిత న్యాయవాదులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు వెంకటేష్, రాము, శ్రీనివాస్, రాము, గౌస్ పాషా, పాశం రవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, పాల్గొన్నారు.

## శ్రీవేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిదిలో శ్రీనివాస్ యాదవ్ జన్మదినవేడుకలు



అభిమానుల సమక్ష్యంలో జన్మదిన వేడుకలు జరుపుకొంటున్న మాజీ ఎంపిపి శ్రీనివాస్‌యాదవ్

**తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 26) :** మండల పరిదిలోని వెల్జాల్ గ్రామంలో స్వయంభూగా వేలసిన శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ ఆలయంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొని స్వామి వారికి, ప్రనత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తి శ్రీనివాస్ యాదవ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బస్ స్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేసి పుట్టిన రోజు సంబరాలు ఘనంగా జరుపుకొన్నారు. అంతకు ముందు తన అభిమానులు తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన జన్మది కార్యక్రమంలో పాల్గోని కేక్ కట్ చేసి తన అభిమానులతో కలసి నిరుపేదలకు పళ్ళు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, ఏఎంసి డైరెక్టర్ వెంకట్ రెడ్డి, మాజీ డైరెక్టర్ నూకం శేఖర్, మాజీ సర్పంచ్‌లు ఈశ్వర్‌నాయక్, రమేష్, రాములు, యాదయ్య, నాగమ



ణి లింగంగౌడ్, విజయ్ రెడ్డి, చంద్రయ్య, లింగం గౌడ్, రమేష్, రాములు, విష్ణ వర్ధన్ యాదవ్, నాయకులు నరేందర్ గౌడ్, నారోత్తం రెడ్డి, మోహన్‌రరెడ్డి, ఈశ్వర్, బాలకుమార్‌గౌడ్, శ్రీశైలం, భీమ్‌లాల్, శ్రీకాంత్ యాదవ్, మధు, సజ్జుపాషా, నూకం వెంకటయ్య, యాదయ్య, శ్రీరామ్, విజయ్, అశోక్, యాదయ్య, జంగయ్య, నర్సింహ, బాలకుమార్ గౌడ్, శ్రీశైలం యాదవ్, గోవర్ధన్ గౌడ్, కృష్ణ, అంజి, చంద్రయ్య గౌడ్, జగన్ రెడ్డి, వెంకటయ్య, పరంధాములు, రాజు, సాయి, మారుతి, శ్రీశైలం, శ్రీను, లింగం, సుల్తాన్, చెన్నకేశవులు, జంగయ్య, పాల్గొన్నారు.



# రోడ్డు అధ్వానం... ప్రయాణం నరకయాతనం

- బురద రోడ్డులో ప్రయాణం కొనసాగిస్తున్న ప్రజలు
- ప్రమాదకరంగా మారిన యాచారం కందుకూర్ రోడ్డు
- వినూత్నంగా నిరసన తెలిపిన ప్రయాణికులు



వినూత్నంగా నిరసన తెలుపుతున్న ప్రయాణికులు

కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 26):అధ్వాన్నంగా మారిన రోడ్డులో ప్రయాణించాలంటే ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. యాచారం కందుకూరు రోడ్డు గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో గ్రీన్ ఫార్మాసిటీ కోసం 13 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణకు 84.5 కోట్లు మంజూరు చేసింది. కందుకూరు నుండి మీర్ఖాన్ పేట్ వరకు రోడ్డు విస్తరణ చేపట్టారు. మీర్ఖాన్ పేట్ శివారులో రెండు కిలోమీటర్ల వరకు మట్టిని తవ్వి బీటి రోడ్డు వేయకుండా వదిలివేశారు. గత ప్రభుత్వంలో వేయకుండా వదిలివేసిన రోడ్డును కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీ పేరుతో మీర్ఖాన్పేట్ గ్రామం పేరు మారుమోగుతుంది.అనేక అంతర్జాతీయ సంస్థలు రావడానికి సిద్ధంగా ఉన్నాయని ప్రభుత్వం చెబుతున్న



అధ్వాన్నంగా తయారు అయిన ప్రధాన రహదారికేకేఆర్

సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్య వైఖరిగా కనబడుతుంది. ఈ రహదారి వెంట నిత్యం వందలాది వాహనాలలో ప్రయాణం కొనసాగిస్తుంటారు. నాగార్జునసాగర్ వెళ్లే ప్రయాణికులు ఇదే దారిని ఆశ్రయిస్తారు. ఎండాకాలంలో దుమ్ము ధూళి, వర్షాకాలంలో బురద మయంగా మారి ప్రయాణికులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళలో రోడ్డుపై గుంతలు కనబడక అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రయాణికులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

**వినూత్నంగా రోడ్డుపై వరి నాటుతూ నిరసన తెలిపిన ప్రయాణికులు:-** ఏళ్లు గడుస్తున్న బీటీ రోడ్డు వేయకపోవడంతో అనేక అవస్థలు ఎదుర్కొంటున్న ప్రయాణికులు మట్టి రోడ్డుపై ఇంతలలో నిలిచిన నీటి బురదలో వరి నాట్లు వేసి వినూత్న నిరసన తెలిపారు. బురద రోడ్డులో ప్రయాణం కొనసాగించాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇప్పటికైనా మా అవస్థలు గుర్తించి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను వేడుకుంటున్నారు.

## గోట్లపల్లిలో వర్షానికి కూలిన ఇల్లు...



పెద్దేముల్ మండల గోట్లపల్లి గ్రామంలో వర్షానికి కూలిన ఇల్లు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై **26**): నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు శనివారం పెద్దేముల్ మండల గోట్లపల్లి గ్రామంలో మద్యాహ్నాం ఓ ఇల్లు పక్కబాగం కూలింది. దీంతో ఏలాంటి ప్రమాదం జరుగలేదని కుటుంబ సభ్యులు తెలియచేశారు. గోట్లపల్లి గ్రామానికి చెందిన వడ్డె లాలమ్మ కురుస్తున్న వర్షాలకు వ్యవసాయ కూలి పనులకు వెళ్లకుండా ఇంట్లో ఉంటుంది. నాలుగు రోజుల నుండి కురుస్తన్న వర్షాలకు ఇంటి పక్క బాగం వర్షాలకు తడిసి కులడం జరిగిందని, ఏలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదని గ్రామ ప్రజలు తెలియచేశారు. ప్రభుత్వం తమకు పరిహారం చెల్లించాలని లాలమ్మ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి.. చెన్గోముల్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి..




వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (జూలై 26): గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని ఎస్సై భరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లి అవకాశముంద ని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు కాలువలు దాటరాదన్నారు.చెరువులు రిజర్వాయర్లు పర్యాటక ప్రదేశాలలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. యువకులు బైకులు, కార్ల సహకారంతో వాగులు దాటే సాహసం చేయరాదని హెచ్చరించారు.గ్రామాలలో ఉండే ప్రజలు శిథిలావస్థలో ఉన్న పాడుబడిన ఇళ్లల్లో ఉండకుండా సురక్షిత ప్రాంతాలలో ఉండాలని తెలిపారు.చిన్నపిల్లలను ఆరు బయటకు పంపించరాదని తల్లిదండ్రులకు సూచించారు. ఇనుప స్తంభాలు ముట్టుకుంటే కరెంట్ షాక్,డ్రైన్ నాళాలు తెరిచి ఉంటే ప్రమాదాలు సంభవించే అవకాశంఉందని సూచించారు.యువకులు భారీగా పొంగిపొర్లుతున్న వాగులు కాలువల దగ్గర ప్రమాదపు సూచిక బోర్డులు ఏర్పాటు చేసి సహాయక చర్యల్లో పాల్గొనాలని అన్నారు.అత్యవసరమైతే 100కు డయల్ చేయాలని అన్నారు.

## దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ ఏన్ శ్రీనివాస్



**దౌల్తాబాద్ మేజర్ న్యూస్.**
మండలంలోని దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్‌ను డిఎస్పి శ్రీనివాస్ తనిఖీ చేశారు. పలు రికార్డులో నమోదైన కేసులను పరిశీలించరు. అనంతరం అక్కడి పోలీస్ సిబ్బందితో రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్ గురించి మాట్లాడారు పోలీస్ అధికారులు ఎల్లప్పుడు అప్రమత్తగా ఉంటాను ఉండాలని క్రమశిక్షణ నిబద్ధతతో తమ విధులను నిర్వహించాలని సూచించారు. విలేజ్ ఆఫీసర్ వ్యవస్థ చాలా కీలకమని అన్నారు. విలేజ్ పోలీస్ అధికారిగా ఉన్న పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామం యొక్క వివరాలను అడిగి తెలుసుకొని ప్రజలతో స్నేహపూర్వక వాతావరణాన్ని రూపొందించాలని సూచించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఒక్క సిసి కెమెరా 100 మందితో సమానం అన్నారు. ఈ కార్యక్రమం డిఎస్పి శ్రీనివాస్.కొడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి.దౌల్తాబాద్ ఎస్ఐ బీ రాజ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.